

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

ఆదివారం 06-07- 2025

4 పేజీలు




# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించిన జగ్గంపేట మోడరన్ డిగ్రీ కాలేజ్ సిబ్బంది



**జగ్గంపేట జూలై 5: మనం న్యూస్ :** స్థానిక గోకవరం రోడ్డులో ని మోడరన్ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపాల్ డాక్టర్ డి చెన్నారావు ఆధ్వర్యంలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఘనంగా సత్కరించి జ్ఞాపిక బహూకరించారు. ఈ సందర్భంగా చెన్నారావు మాట్లాడుతూ కొండలతో, గుట్టలతో ఉన్న ఈ ప్రాంతాన్ని ఆహ్లాదకరమైన వాతావరణం గా తీర్చిదిద్ది మోడల్ డిగ్రీ కళాశాలను ఎమ్మెల్యే నెహ్రూ నిర్మించారని ఇప్పటికే గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఎమ్మెల్యేని కోరారు. వారు ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో మాట్లాడి శాంక్షన్ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, మారిశెట్టి భద్రం, అడబాల భాస్కరరావు, జంపన సీతారామచంద్ర వర్మ, , దాసరి సీతారామకృష్ణ, కొండ్రోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువతికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 8 లక్షలు సాయం అందజేసిన మంత్రి రామానాయుడు



పాలకొల్లు, జూలై 5,మనం ప్రతి నిధి : పోడూరు మండలం మట్టపర్రు గ్రామానికి చెందిన యువతి దొంతుకుర్తి కుమార చంద్ర శశి తేజకు వైద్యసాయం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎనిమిది లక్షల ఎల్ఓసిని మంత్రి రామానాయుడు అందజేశారు. ఆయన్ని గ్రామానికి చెందిన శివాలయ అర్చకులు కొత్తలంక రాధాకృష్ణ తన కుమార్తె క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నందున వైద్య సాయం అందించాలనుకోరగా సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి రాజమండ్రి డెల్టా ఆస్పత్రికి ఎల్ఓసిని మంజూరు చేయించారు తమ కుమార్తెకు వైద్యం నిమిత్తం సాయం చేసిన మంత్రి రామానాయుడుకు రాధాకృష్ణ, గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మైగాపుల శ్రీనివాసరావు లు కృతజ్ఞతలు తెలిపారు.

# మ్యాజిక్ డ్రైన్ తో పారిశుద్ధ్య సమస్యకు చెక్

: మంత్రి కందుల దుర్గేష్





**నిడదవోలు జూలై 5 మనం న్యూస్ :** భూగర్భజలాల పెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ భారం తగ్గడమే లక్ష్యంగా మ్యాజిక్ డ్రైన్ల ను ఏర్పాటు చేసే అంశం పై కూటమి ప్రభుత్వం కసరత్తు చేసిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవోలు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఈ మేరకు మ్యాజిక్ డ్రైన్ల ఏర్పాటు, తద్వారా కలిగే ప్రయోజనాలు,అకిరా మియావాకి విధానం తదితర అంశాల గురించి అధికారులనడిగి మంత్రి దుర్గేష్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అకిరా మియావాకి విధానంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు పారడానికి రహదారుల పక్కన ఇప్పటి వరకు నిర్మిస్తున్న సాధారణ సిమెంట్ కాలువ స్థానంలో మ్యాజిక్ డ్రైన్‌ను ఏర్పాటు చేసి తద్వారా పారిశుద్ధ్యనికి చెక్ పెట్టాలని కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. తద్వారా మురుగు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లే సమస్య ఉండదని, పంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణ భారం తగ్గుతుందని,పల్లెల్లో మురుగు కాల్వల సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే నీరు నిల్వ ఉండకుండా మ్యాజిక్ ట్రైన్ ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు.

# గణపతినీడి రాంబాబు నీకు ఇది తగున

-సర్పంచ్ ఇళ్ల లక్ష్మీ చంద్రిక.

-గణపతినీడి రాంబాబు పంచాయతీలో పెత్తనం చెలాయించడానికి ఆయనకు పంచాయతీకి సంబంధం ఏమిటి.

-ఒక పనికి సంబంధించి రెండుసార్లు బిల్లులు పెట్టానని అనటం అవాస్తవం.



**పోడూరు జులై 5 మనం న్యూస్ :** గణపతినీడి రామ్మోహన్ రాంబాబు ),నీకు ఇది తగునా అని పండితవిల్లూరు గ్రామ సర్పంచ్ ఇళ్ల లక్ష్మీ చంద్రిక ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వానికి చెందిన టిడిపి నాయకుడు గణపతినిడి రామ్మోహన్ ( రాంబాబు) బీసీ సామాజిక వర్గానికి చెందిన మహిళా సర్పంచ్ అని కూడా చూడకుండా నన్ను అనేక వేధింపులకు గురి చేస్తూ మానసికంగా కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన దగ్గర నుంచి ఏడాది కాలంగా అనేక రకాలుగా హింసిస్తున్నారని ఆమె ఆవేదన చెందుతూ శనివారం పండితవిల్లూరు గ్రామ సచివాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు విషయాలను ఆమె పత్రిక విలేకరులకు వివరిస్తూ మాట్లాడారు, గ్రామ సర్పంచ్ గా జీతాలు ఇచ్చే అధికారం తనకు మాత్రమే ఉందనే విషయాన్ని గణపతి నీడి రాంబాబు మరిచిపోయి తన సొంత డబ్బులు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు జీతాలుగా ఇస్తున్నానని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సమక్షంలో చెప్పడం ఎంతవరకు కరెక్ట్ అని అసలు పంచాయతీ కార్మికులకు జీతాలను ఇవ్వడానికి గణపతినీడి రాంబాబుకి ఏమి సంబంధం ఉందని నేను సూటిగా ప్రశ్నిస్తున్నానని అన్నారు.అంతేకాకుండా ఒక పనికి సంబంధించి రెండుసార్లు బిల్లులు పెట్టి పంచాయతీ నిధులు డ్రా చేశానని ఒక మహిళా సర్పంచ్ ని అని కూడా చూడకుండా నిజ నిజాలు తెలుసుకోకుండా నాపై జిల్లా పంచాయతీ అధికారి( డిపిఓ) కి తన పలుకుబడి ఉపయోగించి ఫిర్యాదు చేసి నన్ను అవమానపరిచే రీతిలో నా చెక్కు పవర్ ని క్యాన్సిల్ చేయించారని అయితే వాస్తవానికి మేము చేసిన రెండు పనులకి సంబంధించిన 1,8,000కి ఒకసారి, లక్ష 16 వేల రూపాయలకు ఒకసారి నిధులు డ్రా చేసామని దానికి సంబంధించిన బిల్లులు, కౌంటర్ సంతకాలు కూడా ఉన్నాయని చూపించి కావలసి వస్తే తనిఖీ చేసుకోమని సవాల్ చేశారు. అంతేకాకుండా వైసిపి కి సంబంధించిన తొమ్మిది మంది మెజార్టీ మెంబర్లను కాదని,టిడిపి కి సంబంధించిన నలుగురు మెంబర్ల మాట నెగ్గాలని పంతం పట్టి దానికి తగ్గట్టుగా మేము సూచించిన వ్యక్తిని పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడిగా తొలగించాలని పట్టుబడుతూ,వేరొకరికి ఉద్యోగం ఇచ్చారని ఇది ఎంతవరకు కరెక్ట్ అని దీనికి కూడా గణపతినీడు రాంబాబు మాత్రమే కారణమని ఆరోపించారు.ప్రతి చిన్న విషయానికి నేను చెప్పినట్టు మాత్రమే సర్పంచ్ గా నువ్వు నడుచుకోవాలి తప్ప నీ ఇష్టం వచ్చినట్లు చేస్తానంటే ఇది వైసీపీ ప్రభుత్వం కాదని కూటమి ప్రభుత్వం అని నువ్వు గుర్తుపెట్టుకోవాలని రాంబాబు బెదిరిస్తున్నారని అన్నారు. గణపతి నీడి రాంబాబు వ్యవహరిస్తున్న శైలి పట్ల నేను స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన కూడా స్థానిక కూటమి నాయకులు చెప్పినట్లు నడుచుకోవాలని అన్నారని తెలిపారు.బడుగు బలహీన వర్గాలకు చెందిన బీసీ మహిళ సర్పంచ్ గా ఉంటే చూసి ఓర్వలేని గణపతనీడి రాంబాబు కి గ్రామపంచాయతీ వ్యవహారాలతో సంబంధం ఏముందని ఆవేదన వ్యక్తం చేశారు, ఒక బీసీ మహిళగా, గ్రామ సర్పంచ్ గా గణపతినీడు రాంబాబుకి తలొగ్గేది పని చేసేది లేదని అవసరమైతే తన 9 మంది మెంబర్లతో జగనన్న దగ్గరికి వెళ్లి రాజీనామా చేయడానికి అయినా సిద్ధమని తెలిపారు. రాంబాబుకి పంచాయతీ కార్యదర్శి కూడా సహకరించటం, ఆయన చెప్పినట్టు చేయడం అలవాటుగా మారిందని అన్నారు. పంచాయతీ కార్మికులకు నేను ఏదైనా పని పురమాయిస్తుంటే సర్పంచి చెప్పిన ఆ పని చేయొద్దని నేను చెప్పిన పని మాత్రమే చేయాలని పంచాయతీ కార్మికులను కూడా రాంబాబు బెదిరించడం నీచమని విమర్శించారు.రాంబాబు కూటమి నాయకుడు అయితే ఆయనకు అంత సత్తా ఉంటే నియోజకవర్గ కార్యకలాపాల్లో పాలు పంచుకోవాలని తప్ప పంచాయతీ కార్యక్రమాల్లో తల దూర్చటం ఆయనకే చిన్నతనమని విమర్శించారు. ముఖ్యంగా నేను ఈ గ్రామంలో ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్ నని నేను ప్రజలకు మాత్రమే జవాబు దారుగ పని చేస్తాను తప్పితే, గణపతి నీడ రాంబాబు లాగా పార్టీ పేరు చెప్పుకుని అజమాయించి చలాయించే వ్యక్తిని కాదని తెలిపారు.అలాగే గ్రామ సర్పంచిగా తీర్మానాలు ఎజెండాలు గురించి నాకు తెలియకుండా, గణపతినీడు రాంబాబు చెప్పినట్టుగానే పంచాయతీ కార్యదర్శి తీర్మానాలు చేసి నన్ను మీటింగులకు మాత్రమే రమ్మంటున్నారని ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు.మనం ప్రజాస్వామ్యంలో బ్రతుకుతున్నామా భారత రాజ్యాంగం ప్రకారమే పరిపాలన సాగుతుందా ఈ రాష్ట్రంలో లేక సొంత రాజ్యాంగాలను రచించుకుని పరిపాలన కొనసాగిస్తున్నారు అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ కి విలువని పంచాయతీ పరిపాలన దేనికని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ఎలా నెరవేరుతుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైసిపి వార్డు మెంబర్లు కె అనంత సత్య నాగేశ్వరరావు, టి లక్ష్మి శిరీష, కే శ్రీవాణి, పి సుమజ, కే కాంతారావు, వైఎస్ఆర్సిపి నాయకులు గుబ్బల వీరబ్రహ్మం, పోడూరు మండలం సర్పంచ్ సాంబార్ అధ్యక్షులుగుబ్బల ఉషారాణి,గెద్దాడ ఏకలవ్య, గుడాల చంటిబాబు, సర్పంచ్ రామన వీర్రాజు, చుట్టుగుళ్ళ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# 9 నుంచి నర్సాపురం - తిరువన్నమలై (అరుణాచలం) ప్రత్యేక రైలు సౌకర్యం

## డీఆర్‌యూసీసీ సభ్యులు - జక్కంపూడి కుమార్ వెల్లడి



**పాలకొల్లు, జూలై 5,మనం ప్రతి నిధి :** నర్సాపురం నుండి - తిరువన్నమలై (అరుణాచలం)వరకు ప్రత్యేక రైలు 8 వారాలు బీపాటు నుండి ప్రారంభం -కానుందని ,- దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డీఆర్‌యూసీసీ సభ్యులు జక్కంపూడి కుమార్ తెలిపారు.తిరువన్నమలై (అరుణాచలేశ్వర స్వామి దర్శనం) కోసం నర్సాపురం నుండి ప్రత్యేక రైలు నడపడానికి దక్షిణ మధ్య రైల్వే ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రైలు ప్రారంభం కావడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.ఈ రైలు సేవ ప్రారంభం కావడం వెనుక పాలకొల్లు చాంబర్ ఆఫ్ కామర్స్, అరుణాచలేశ్వరుని భక్తులు, మరియు సమాజంలోని గౌరవనీయ వ్యక్తుల వినతులు, కీలక పాత్ర వహించాయి. ముఖ్యంగా ఈ అంశాన్ని కేంద్రంలో ముందుకు తీసుకెళ్లిన కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సహకారం ఎంతో విలువైనదిగా నిలిచింది.అన్నారు. ప్రత్యేక రైలు ప్రతి బుధవారం (8 వారాలు) మధ్యాహ్నం 1 గంటకు నర్సాపురం నుంచి బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 5 గంటలకు తిరువన్నమలైకి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంగా గురువారం (8 వారాలు) ఉదయం 11 గంటలకు బయలుదేరి శుక్రవారం ఉదయం 3 గంటలకు నర్సాపురానికి చేరుకుంటుంది. ఇది మన రాష్ట్రం నుంచి అరుణాచలం వెళ్లే తొలి ప్రత్యేక రైలు కావడం గర్వకారణం. అన్నారు. ఈ రైలు నర్సాపురం, పాలకొల్లు, భీమవరం, ఆకివీడు, ఒంగోలు, తిరుపతి, చిత్తూరు, కాట్పాడి వంటి ప్రముఖ స్టేషన్లకు సేవలందిస్తూ, భక్తులకు ఎంతో సౌకర్యాన్ని కలిగించనుంది. ఈ అవకాశాన్ని కల్పించిన దక్షిణ మధ్య రైల్వే అధికారులకు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ కి, విజయవాడ డివిజన్ డీఆర్ఎం కి, జి.యమ్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. భవిష్యత్తులో మరిన్ని రైలు సదుపాయాలు అందించేందుకు నేను నిరంతరం కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.అన్నారు.

# కాకినాడ జిల్లాలో వంగవీటి మోహన్ రంగా విగ్రహల ఆవిష్కరణలో వంగవీటి రాధా తో కలిసి పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్.



**జగ్గంపేట జూలై 5.మనం న్యూస్ :** జగంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో గ్రామ కాపు యువత ఏర్పాటుచేసిన స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ విగ్రహావిష్కరణకు విచ్చేసిన వంగవీటి రాధాకృష్ణకు ఘన స్వాగతం పలికిన తుమ్మలపల్లి రమేష్ అనంతరం మల్లెపల్లి లో విగ్రహావిష్కరణలో వంగవీటి రాధ గారితో కలిసి పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్. అనంతరం ప్రతిపాడు నియోజకవర్గం ప్రతిపాడు మండలం కొత్త ఎర్రవరం గ్రామంలో గ్రామ యువత ఏర్పాటుచేసిన విగ్రహావిష్కరణ, అనంతరం తిరుమల గ్రామంలో కాపు యువత ఏర్పాటు చేసిన వంగవీటి మోహన్రంగా విగ్రహావిష్కరణలో వంగవీటి రాధాకృష్ణ గారితో కలిసి పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో కాకినాడ జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# కార్మిక దోపిడి విధానాన్ని ఉపసంహరించుకోవాలి



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 5 (మనం న్యూస్) :** కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్లనురద్దు చేయాలనీ జూలై 9 జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం కోరింది శనివారం జంగారెడ్డి గూడెంలో కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రవి మాట్లాడుతూ లేబర్ కోడ్లన సమర్థిస్తూ8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచి క్యాబినెట్ లో ఆమోదించడం కార్మికులకు వెన్నుపోటు పొడవటమేననిఆవేదన వ్యక్తం చేశారు.

# గ్రామ కార్యదర్సుల సమస్యల పై డీపీవో కు వినతి పత్రం అందజేత



**భీమవరం, జూలై 5,మనం బ్యూరో :** పశ్చిమగోదావరి జిల్లా గ్రామపంచాయతీ అధికారి కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ కార్యదర్శిల సమస్యలు పై డీపీవో నూకల రామ్ నాథ్ రెడ్డి ని కలసి ఆయన కు వినతి పత్రం పశ్చిమగోదావరి జిల్లా యూనియన్ అధ్యక్షులు పాల శారద శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు దొంగ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి దేవాబత్తుల నాగదేవి, కోశాధికారి సుంకర వెంకటేష్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు మండల కార్యవర్గ సభ్యులు అందరూ కలసి వినతి పత్రం అందించడం జరిగినది అని శ్రీనివాస్ తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ప్రజాభి సేకరణ లో ఇబ్బందులు,ఉదయాన్నే విధులు కు హాజరు కావడం వలన మహిళా కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలు గురించి వినతి పత్రం లో పేర్కొన్నాట్లు తెలిపారు. గ్రామ కార్యదర్సులు అంటే గ్రామాల్లో కొందరు గిట్టని వారుంటారని వ్యతిరేకం గా వుండే వారుంటారని అందువల్ల ఆ విధానం గ్రామ కార్యదర్శి ల పట్ల వర్తింప చేయకుండా చూడాలని కోరినట్లు శ్రీనివాస్ తెలిపారు.

# లోక్ ఆదాలత్ లో 183 కేసుల పరిస్కారం







**పాలకొల్లు, జూలై 5,మనం ప్రతి నిధి :** పాలకొల్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అయిన షేక్ జియావుద్దీన్ మాట్లాడుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి మరియు డిస్ట్రిక్ లీగల్ సర్వీస్ అథారిటీ ఏలూరు వారి అదేశాల మేరకు పాలకొల్లు కోర్ట్ ప్రాంగణం లో జాతీయ లోకాదాలత్ నిర్వహించడం జరిగిందని ఈ అదాలత్ లో ఐపీసీ కేసులు -84,చెక్కు బౌన్స్ కేసులు -7,ఎక్సజ్ కేసులు -28,ప్రామిసరీ నోట్ కేసులు -14,మనోవర్తి కేసులు -4,డీవీసీ కేసులు -2,ఎగ్జిక్యూషన్ పిటిషన్ కేసులు -3,బ్యాంకు ప్రిల్టిగేషన్ కేసు -1,బెంచ్ కోర్టు కేసులు -39 మొత్తం 183 కేసులు పరిష్కరించడం జరిగిందని, తధ్వారా బాధిత కక్షిదారులకు రూ 1,32,32,835/- వివిధ కేసులో పరిహారంగా ఇవ్వడం జరిగిందని తెలియచేశారు.ఈ లోకాదాలత్ లో పాలకొల్లు బార్ ప్రెసిడెంట్ అయిన ఆర్. వి. సూర్యనారాయణ,మరియు%బ% న్యాయవదులు చంటి, పూర్ణ రవి చంద్ర మరియు ఇతర న్యాయ వాదులు, కక్షి దారులు, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు అందజేత



**పాలకొల్లు, జూలై 5,మనం ప్రతి నిధి :** పాలకొల్లు మండలం సగం చెరువు గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ ఎన్ ఆర్ పేటలో విద్యార్థులకు పూర్వ విద్యార్థి, విశ్రాంత ఉద్యోగి అయిన కవురు వెంకటసుబ్బయ్య వ్రాత పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టి పెరిగిన గ్రామం చదువుకున్న స్కూల్లో ఇటువంటి కార్యక్రమంలో నేను భాగస్వామ్యుడిని కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను గౌరవిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలందరూ మంచి క్రమశిక్షణ కలిగి చక్కగా చదువుకొని వృద్ధుల్లోకి వచ్చి గ్రామ ప్రజలకు, చదువుకుంటున్న విద్యార్థులకు సహాయంగా ఉండాలని కోరారు. ఇదే స్కూల్లో నాలుగవ తరగతి చదువుతున్న గుడాల ఏక్షిత హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన డాన్స్ పోటీలలో బహుమతి గెలుచుకున్న సందర్భంగా సుబ్బయ్య మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ కుడిపూడి అనిత, టిడిపి మండల అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, సర్పంచ్ కడలి నాగమణి, ఎంపీటీసీ మామిడి చెట్టి లలిత కుమారి, గ్రామ నాయకులు పంపన రాంబాబు, శీలం వరప్రసాద్, జగన్నాధ రావు, బాలకృష్ణ, అశోక్, నాని ,ఉపాధ్యాయులు కళావతి, షాధిక్ ఉన్నీషా విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈ మాసాంతంలో మహీంద్రా బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ ప్యాక్ టూ డెలివరీలు ప్రారంభం




**గాంధీ నగర్ జులై ఐదు మనం న్యూస్:** మహీంద్రా ఎలక్ట్రిక్ ఎస్యువిలు ఇప్పుడు భారతదేశంలో ఈవీ మార్కెట్ లీడర్లుగా మారాయి. కస్టమర్ల అపూర్వ విశ్వాసం, ఆసక్తి కారణంగా, దేశవ్యాప్తంగా ప్రతి 10 నిమిషాలకు ఒక మహీంద్రా ఎలక్ట్రిక్ ఎస్యువి అమ్ముడవుతోంది. ఈ అద్భుతమైన విజయ పరంపరను కొనసాగిస్తూ, మహీంద్రా ఈ నెల చివరి నుండి రూ. 21.90 లక్షల ఆకర్షణీయమైన ధరకు దాని అత్యంత విజయవంతమైన బీఈ 6, ఎక్స్ఈవీ 9ఈ ఈఎస్యువిల కోసం ప్యాక్ టూ డెలివరీలను ప్రారంభిస్తోంది. ప్యాక్ టూ ఇప్పుడు ఇప్పటికే ఉన్న 59 కిలోవాట్ వేరియంట్‌తో పాటు 79 కిలోవాట్ బ్యాటరీ అవకాశాన్ని కలిగి ఉంటుంది. ఇది వరుసగా 500 కిమీ, 400 కిమీ వాస్తవ రేంజ్ ను అందిస్తోంది.

# గొల్లప్రోలు తాటిపర్తి లో డెంగ్యూ వ్యాధిపై అవగాహన సదస్సులు



**గొల్లప్రోలు జూలై 6 మనం న్యూస్ :** మండల కేంద్రమైన గొల్లప్రోలు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్లు వైద్య సిబ్బంది డెంగ్యూమలేరియా లాంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలకు వైద్యులు ఇంటింటా విస్తృత ప్రసారం సాగిస్తున్నారు దీనిలో భాగంగా పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ పరిస్థితికి అనుకూలంగా మసులుకుంటూ ఇంటి పరిసరాలలో శుభ్రంగా మురికి నీరు లేకుండా చూసుకోవాలన్నారు ముందు జాగ్రత్త సిరియల్ లో భాగంగా వైద్యాధికారుల సూచనల మేరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు ఈ కార్యక్రమంలో తాటిపర్తి గొల్లప్రోలు చేబ్రోలు వైద్య అధికారులు పలువురు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గొల్లప్రోలు సచివాలయం1 .పరిధిలో డెంగ్యూ మాసోఉత్సవాలు



**గొల్లప్రోలు జూలై 6 మనం న్యూస్ :** గొల్లప్రోలు నగర పంచాయతీ 1వ. సచివాలయంపరిధిలో శనివారం అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ అమృత రావు ఆధ్వర్యంలో డెంగ్యూ మాసో ఉత్సవాలు నిర్వహించారు భాగంగా వైద్యాధికారులు ఇంటింటా విస్తృత ప్రచారం ప్రజలకు కల్పిస్తూ డెంగ్యూ వ్యాధి వ్యాప్తి మరియు నివారణ చర్యలుగురించిప్రజలకుసూచించారు అలాగే మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు అపరశుభ్రతగా లేకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ అమృత రావు పలువురు వైద్య సిబ్బంది కార్యక్రమంలో సూచించినట్లుగా తెలియపరిచారు.

# రేపు గొల్లప్రోలులో జరిగే వైసిపి సర్వసభ సమావేశానికి కార్యకర్తలు తరలిరావాలి

వైసీపీ నేత మొగలి



**గొల్లప్రోలు, జూలై 6 మనం న్యూస్ :** వైయస్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిఆదే శాల మేరకు పిఠాపురం వైయస్సార్ పార్టీ ఇంచార్జి వంగా గీత విశ్వనాథం ఆధ్వర్యంలో 7తేదీ సోమవారం నిర్వ హించే వైయస్సార్ పార్టీ సర్వసభ సమావేశానికి మండల కేంద్రం గొల్లప్రోలు. వైయస్సార్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని వైయస్సార్ పార్టీ కాకినాడ జిల్లామాజీ కార్యవర్గ సభ్యుడు మొగలి అయ్యారావు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

# మానవత్వానికి మారు పేరుగా సీఐ విద్యాసాగర్

యాక్సిడెంట్‌లో గాయపడ్డ వ్యక్తిని హాస్పిటల్ లో జాయిన్ చేయించిన సీఐ.





**ఆలమూరు జూలై 5 మనం న్యూస్ :** ఆలమూరు మండలం బందోబస్తులో భాగంగా జొన్నాడ గోదావరి బ్రిడ్జి మీద సీఐ విద్యాసాగర్ వెళ్తుండగా అదే సమయంలో యాక్సిడెంట్ కు గురైన వ్యక్తిని చూసి చలించిపోయిన సీఐ తన వాహనాని ఆపి హుటాహుటిన యాక్సిడెంట్ అయిన వ్యక్తిని జీపులో తీసుకుని రావులపాలెం ప్రైవేట్ హాస్పిటల్లో చేర్చారు. ఈ ఘటనలో కాలు ఫ్యాక్చర్ అయినట్టుగా సమాచారం ఉండటంతో బంధువులకు సమాచార అందించమని సిబ్బంది ఆదేసించిన సీఐ విద్యాసాగర్. ఈ సంఘటన చూసిన ప్రయాణికులు, ప్రజలందరూ సీఐ చేసిన పనిని చూసి హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రతి పోలీస్ అధికారి మీలా ఆదర్శవంతంగా ఉండాలని సమాచారం అందుకున్న బంధువులు కూడా సీఐ విద్యాసాగర్ కి పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో కూడా సీఐ విద్యాసాగర్ ఒక వివాహిత బ్రిడ్జి పై ఆత్మహత్యా యత్నం చేస్తుండగా ఆమెను కాపాడి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడం జరిగింది. ఇది రెండొవ ఘటన.

# విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషి

కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.








**కొత్తపేట జూలై 05 మనం న్యూస్.** మండల పరిధిలోని మోడేకుర్రు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్య సిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చిన శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థిమిత్ర కిట్లను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శనివారం అందజేశారు. ఎమ్మెల్యే విద్యార్థులతో ముచ్చటించి పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకుని ఉన్నత స్థితికి చేరుకోవాలని వారితో అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# మోటార్ సైకిల్ అదుపు తప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు





**గొల్లప్రోలు, జూలై 6 మనం న్యూస్ :** మోటర్ సైకిల్ అదుపుతప్పడంతో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు పరిశీలిస్తే... గొల్లప్రోలు మండల పరిధి తాటిపర్తి గ్రామానికి చెందిన అమరావతి శ్రీను గొల్లప్రోలు నుండి స్వగ్రామం తాటిపత్తి మోటార్ సైకిల్ పై వెళుతుండగా పట్టణ శివారు నల్లంవారి హౌసింగ్ వెంచర్ వద్దకు వచ్చేసరికి బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన పారిశుద్ధ్యం సిబ్బంది డంప్ చేసిన కాళీ కొబ్బరి బొండాలు బస్తాపైకి దూసుకుపోయి తిరగబడింది. ఈ ప్రమాదంలో శ్రీను మోటర్ సైకిల్ పై నుండి రోడ్డు మీద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న గొల్లప్రోలు పోలీసులు హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర గాయాలతో పడి ఉన్న శ్రీనును 108 వాహనంలో చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ ఘటనా స్థలాన్ని పరిశీలించారు.ఈ ప్రమాద ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# రూ. 50 వేలు విరాళం అందజేత



**పాలకొల్లు, జూలై 5,మనం ప్రతి నిధి :** శ్రీ క్షీరా రామ లింగేశ్వరా స్వామీవారి దేవస్థానం నిత్య అన్నదానం నకు ఘరిమెల్ల నాగ వెంకట రవి శంకర్, సీత దంపతులు, కాకినాడ రూ. 50000/-లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ముచ్చెర్ల శ్రీనివాస్ కి శనివారం విరాళము గా అందచేశారు. విరాళం గా అందచేసిన దాతను శాలువాతో సత్కారించి, స్వామివారి ఫోటో తీర్ధ ప్రసాదములు అందచేసినారు.ఆలయ సుప్రింటెండెంట్ వాసు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతుల ఆందోళన



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 5 మనం న్యూస్ :** జంగారెడ్డి గూడెం మండలం పెరపేట గ్రామం గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతులు శనివారం ఆందోళన చేపట్టారు తమ పొలాలకు వెళ్లేందుకు సర్వీస్ రోడ్ ఇవ్వాలని నినాదాలు చేసారు తక్కువ పరిహారం ఇచ్చిన హైవే నిర్మాణం కోసం తమపొలాలను ఇచ్చామని రైతులు తెలిపారు అధికారులు సర్వీస్ రోడ్ నిర్మించాలని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

మనం

ఆదివారం 06 - 07 - 2025

# అక్రమ ఇసుక గుట్టురట్టు

- తండోపతండాలుగా ఇసుక తరలింపు
- చిద్రమౌతున్న రోడ్లు
- దివాన్ చెరువు బిజపురి టౌన్ షిప్ సమీపంలో ఇసుక నిల్వలు
- సుమారు 7వేల టన్నుల ఇసుక నిల్వలు
- నడి రోడ్డు పై ఇసుక నిల్వలు





రాజానగరం, జూలై 05, మనం న్యూస్ : అక్రమ ఇసుక నిల్వలపై వచ్చిన పిర్యాదు మేరకు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు. జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ రాజమహేంద్రవరం వారి కార్యాలయపు సాంకేతిక సిబ్బంది మనీషా మరియు శైలజ,జిల్లా టాస్క్ ఫోర్స్ ,తూర్పు గోదావరి సిబ్బంది ఎస్. ఐ. ఆంజనేయులు మరియు ఆర్.టి.ఓ.హెూమ్ గార్డ్ గిరిబాబు మరియు రెవెన్యూ సిబ్బంది దివాన్ చెరువు గ్రామం,రాజానగరం మండలంలో గల బీజాపూరి టౌన్ షిప్ నందు సంయుక్త తనిఖీ నిర్వహించి 2 ప్రదేశాలలో అనగా సర్వే నెం:616/1 %ఐ% 583/2 నందు అక్రమంగా నిల్వ చేసిన ఇసుక గుట్టను గుర్తించి వాటిని కొలతలు వేసి సుమారు 260 టన్నులు మరియు 500 టన్నులు పరిమాణం ఉన్నట్లు గా నిర్ధారించి సదరు ప్రదేశాలలో ఇసుక నిల్వలను సీజ్ చేసి స్థానిక గ్రామ రెవెన్యూ అధికారి డి.రామ జోగి వారికి తదుపరి చర్యలు , భద్రత నిమిత్తం అప్పగించడమైనది.

# రెండు జిల్లాల మెడికల్ మాఫియా గుట్టురట్టు

- జిల్లాలోని పలు మెడికల్ షాపులలో నిషేధిత మందులు గుర్తింపు
- తీగ లాగితే డొంక కదిలింది
- మురళీకృష్ణ మెడికల్స్ పై అధికారులు దాడి
- నిషేధిత మందుల విక్రయాలు
- ఎమ్మార్పీ పై నాలుగు రెట్లు అధిక రేట్లు అమ్మకాలు









**కొయ్యలగూడెం జులై 5(మనం ప్రతినిధి):**ఏలూరు జిల్లాలోని పలుచోట్ల మెడికల్ అధికారులు మెడికల్ షాపులపై తనిఖీలు నిర్వహించారు.తీగ లాగితే డొంక కదిలినట్లు రెండు జిల్లాల్లో మెడికల్ మాఫియాకు అడ్డాగా మారిందని చెప్పుకోవచ్చు సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించడంతో మెడికల్ అధికారులే ఆశ్చర్యపోయే విధంగా మెడికల్ మాఫియా రెచ్చిపోతుందని చెప్పుకోవచ్చు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం పట్టణంలోని తనిఖీలు నిర్వహించి మెడికల్ మాఫియా గుట్టురట్టు చేసిన మెడికల్ అధికారులు కొయ్యలగూడెం పట్టణంలోని శ్రీ మురళీకృష్ణ మెడికల్స్ లో నిషేధిత మందులను విక్రయాలు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.మెడికల్ షాపుపై దాడి నిర్వహించిన జంగారెడ్డిగూడెం మెడికల్ ఆఫీసర్ షేక్ అబుదలి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని జంగారెడ్డిగూడెం,బుట్టాయిగూడెం, కొయ్యలగూడెం మండలాల్లో దాడులు నిర్వహించామని ఈ దాడుల్లో భాగంగా కొయ్యలగూడెం పట్టణానికి చెందిన మురళీకృష్ణ మెడికల్స్ తనిఖీలు నిర్వహించగా నిషేధిత మందులను భారీగా పట్టు పడ్డాయని అంతే కాకుండా ఎమ్మార్పీ ధరలను మించి నాలుగు రెట్లు అధికంగా విక్రయిస్తున్నట్లు,గర్భ విచ్చిత్తి సంబంధించిన మందులను కూడా గుర్తించామని ఆయన తెలియజేశారు. అసలు ఇలాంటి నిషేధిత మందులను ఎవరి ద్వారా వీరికి సరఫరా అవుతున్నాయని వివరాలు సేకరించగా తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి కి చెందిన గణేష్ అనే వ్యక్తి హైదరాబాదు నుంచి ఈ మందులను తీసుకొచ్చి ద్విచక్ర వాహనంపై తిరుగుతూ జిల్లాలోని కొన్ని మండలాలలో ఎలాంటి బిల్లులు,అనుమతులు లేకుండా నిషేధిత మందులను మెడికల్ షాపులకు అందిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అనుమతులు లేకుండా విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్న మందులను అధికారులు గుర్తించి స్వాధీనపరచుకునీ డ్రగ్ అండ్ కాస్మెటిక్ యాక్టర్ ప్రకారం కేసులు నమోదు చేసినట్లు మెడికల్ అధికారి అబుదలి తెలియజేశారు.ఎలాంటి అనుమతులు లేకుండా నిషేధిత మందులు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# భారతదేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలనే మోడీ ప్రభుత్వ దృఢ సంకల్పానికి 'ఆపరేషన్ సిందూర్' అత్యుత్తమ ఉదాహరణ

**అమిత్ షా**






**విశాఖపట్నం జులై 5 ( మనం న్యూస్ )**కేంద్ర హెూంమంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షా, గొప్ప చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన తరుణంలో, పూణేలోని ప్రతిష్టాత్మక జాతీయ రక్షణ అకాడమీ (%చీణూ%)లో ప్రఖ్యాత మరాఠా కమాండర్ శ్రీమంత్ బాజీరావు పేష్వా %×% విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ చర్య పేష్వా బాజీరావు యొక్క అసమానమైన పరాక్రమాన్ని గౌరవించడమే కాకుండా, జాతీయ రక్షణ మరియు సాంస్కృతిక వారసత్వం పట్ల మోడీ ప్రభుత్వ లోతైన నిబద్ధతను కూడా సూచిస్తుంది. 'ఆపరేషన్ సిందూర్' వెనుక ఉన్న ధైర్యాన్ని గుర్తుచేసుకుంటూ, అమిత్ షా, "ఈ ఆపరేషన్ మోడీ ప్రభుత్వ వ్యూహాత్మక స్పష్టతకు మరియు స్వరాజ్‌ను రక్షించాలనే మన అచంచలమైన సంకల్పానికి నిదర్శనంగా నిలుస్తుంది" అని వ్యాఖ్యానించారు. ఇది సరిహద్దుల వద్ద భారతదేశం యొక్క శక్తిని ప్రదర్శించడం మాత్రమే కాదు, నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ఇప్పుడు బలం మరియు దృఢ నిశ్చయంతో తన గౌరవాన్ని కాపాడుకునే దేశం అని స్పష్టమైన సందేశం.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికత 'వికాస్ భీ, విరాసత్ భీ' (వారసత్వంతో పాటు అభివృద్ధి) సమతుల్య జాతీయ మార్గాన్ని ప్రతిబింబిస్తుంది, ఇది దేశం యొక్క అద్భుతమైన గతాన్ని పునరుజ్జీవింపజేస్తూ ఆధునిక మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తుంది. ఈ దార్శనికత ప్రకారం, శతాబ్దాలుగా భారతదేశ స్ఫూర్తిని తీర్చిదిద్దిన ఆ చారిత్రక వ్యక్తుల గొప్ప వారసత్వాన్ని మన యువత మరియు సైనికులకు పరిచయం చేయడం చాలా ముఖ్యం. %చీణూ%లో బాజీరావు పేష్వా విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఒక ఉత్సవ కార్యక్రమం కంటే ఎక్కువ, ఇది భారతదేశ భవిష్యత్ నాయకులు గతంలోని వీరత్వం మరియు వ్యూహాత్మక వైభవం నుండి ప్రేరణ పొందాలని ఒక ప్రకటన. శ్రీమంత్ బాజీరావు పేష్వా ఐ భారత చరిత్రలో గొప్ప సైనిక కమాండర్లలో ఒకరిగా కొనసాగుతున్నారు. ఆయన తన జీవితకాలంలో 41 యుద్ధాలు చేశారు మరియు ఒక్క యుద్ధంలోనూ ఓడిపోలేదు. ఆయన నాయకత్వం మరాఠా సామ్రాజ్య ప్రభావాన్ని ఉత్తర భారతదేశంలో లోతుగా విస్తరించింది మరియు ఆయన వేగవంతమైన, ధైర్యమైన వ్యూహాలను సైనిక వ్యూహంలో అధ్యయనం చేయడం కొనసాగుతోంది. ఎన్‌డిఏ వంటి సంస్థలో ఆయన విగ్రహాన్ని ఉంచడం ద్వారా, భారతదేశం తన స్వంత గర్వించదగిన చరిత్ర యొక్క పాఠాల నుండి నేర్చుకుంటూ ముందుకు సాగుతోందని మోడీ ప్రభుత్వం నొక్కి చెబుతోంది. "ఈ ప్రభుత్వానికి, సాంస్కృతిక గౌరవాన్ని మరియు యుద్ధ వారసత్వాన్ని గౌరవించడం పరిపాలనతో సమానం" అని అమిత్ షా నొక్కిచెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత దశాబ్దాలుగా, భారతదేశపు చాలా మంది వీరులను పక్కన పెట్టారు లేదా మరచిపోయారు. కానీ ప్రధానమంత్రి మోడీ జాతీయ జ్ఞాపకార్థం వారి సరైన స్థానాన్ని పునరుద్ధరించడానికి స్థిరమైన చర్యలు తీసుకున్నారు, అది స్టేడియాలకు మేజర్ ధ్యాన్ చంద్ పేరు మార్చడం, భగత్ సింగ్ మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను ఏర్పాటు చేయడం లేదా ఇప్పుడు వీర్ సావర్కర్ మరియు బాజీరావు పేష్వా వంటి పరాక్రమవంతులను అమరత్వం చేయడం వంటివి కావచ్చు. ఎన్‌డిఏ వద్ద బాజీరావు విగ్రహం ఉండటం దేశాన్ని రక్షించడం అంటే అధునాతన ఆయుధాల గురించి మాత్రమే కాదు, అంతర్గత బలం, సాంస్కృతిక అవగాహన మరియు సేవ చేయడానికి దృఢ సంకల్పం గురించి కూడా గుర్తు చేస్తుంది. భారతీయత, సంప్రదాయం మరియు సాంకేతికత చేయి చేయి కలిపి ముందుకు సాగే ఈ సినర్జీని మోడీ ప్రభుత్వం రూపొందిస్తోంది. బాజీరావు పేష్వా విగ్రహం కేవలం గతానికి నివాళి మాత్రమే కాదుబీ ఇది భవిష్యత్తుకు ప్రతిజ్ఞ. ఆపరేషన్ సిందూర్ నుండి 'వికాస్ ఔర్ విరాసత్' మంత్రం వరకు, మోడీ-షా నాయకత్వం భారతదేశాన్ని స్వావలంబన, ఆత్మవిశ్వాసం మరియు ఆత్మరక్షణ దేశంగా మారడానికి మార్గనిర్దేశం చేస్తూనే ఉంది. వారు భారతదేశ చారిత్రక చైతన్యాన్ని కాపాడటమే కాకుండా జాతీయ మనస్సులో దానిని తిరిగి రగిలించారు. ఈ సంకల్పమే నవ భారతదేశాన్ని రూపొందిస్తోంది, ఇక్కడ సంప్రదాయం మరియు ఆధునికత కలిసి ఉంటాయి, ఇక్కడ ధైర్యవంతులు గుర్తుంచుకుంటారు మరియు దేశ సార్వభౌమత్వాన్ని బెదిరించే వారికి దృఢమైన ప్రతిస్పందన లభిస్తుంది.

## 7న ఒంగోలు లో ఎమ్మార్పీఎస్ మాదిగ మహా మేళా సభ



**గాంధీనగర్ జులై 5 మనం న్యూస్ :** :ఈ నెల 7న ఒంగోలు లో జరుగబోయే 31వ ఎమ్మార్పీఎస్ మాదిగ మహా మేళా సభ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం లో కార్యకర్తలు పాల్గొని బలోపేతం చెయ్యాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ మాణికొండ శ్రీధర్ పిలుపునిచ్చారు.అదేవిధంగా నగరంలోని ఎస్కేపివివి చిట్టూరి హై స్కూల్ నందు రెండు ప్రభుత్వాల ప్రతినిధులను, అమర వీరులను ఆహ్వానించి వారిని గౌరవించుకొని, సన్మానించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు కరతాల పత్రాలను అందచేశారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్ జులై 5 మనం న్యూస్** :శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత సోమల కార్తీక్ చంద్ర సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, దత్త జ్యోతి, గద్దల ధనలక్ష్మి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## 7న ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం వేడుక



**గాంధీనగర్ జూలై 5 మనం న్యూస్ :** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వం ఎంఆర్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం, ఎంఆర్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ 60వ పుట్టిన రోజు సందర్భంగా ఎన్టీఆర్ జిల్లాలో ప్రతి మాదిగ గ్రామాలలో, విజయవాడ ప్రతి ఏరియాలో ఎంఆర్పీఎస్ జెండా ఆవిష్కరణలు, పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని, ఎంఆర్పీఎస్ ఎన్టీఆర్ జిల్లా ఇన్ చార్జ్ ఆదిములపు ప్రకాష్ మాదిగ కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. జిల్లాలో ఎప్పుడు లేని విధంగా నూతన దిమ్మలతో జెండా ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్నారని, ఎస్సీ వర్గీకరణ ఫలాలు, మాదిగ మాదిగ ఉపకులాలకు అందుతున్న ఈ తరుణంలో పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగాఎన్నుకున్న ఎంఆర్పీఎస్, ఎంఎస్ పీ అర్బన్ నేతల వివరాలను తెలియజేశారు. ఎంఆర్పీఎస్ విజయవాడ అర్బన్ కన్వీనర్ గా వేల్పుల సురేష్ మాదిగ, ఎంఎస్పీ విజయవాడ అర్బన్ కన్వీనర్ గా పరసకృష్ణ, ఎంఆర్పీఎస్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఇంచార్జ్ గా బుదాల విజయ్ మాదిగ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ నెల 6వ తేదీ ఆదివారం ఉదయం రాణిగారితోట బాబు జగజ్జీవన్ రామ్ చౌక్ వద్ద డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళి కార్యక్రమం, అనంతరం అన్నదాన కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో మంద పిచ్చయ్య మాదిక, లింగాల నరసింహులు మాదిగ, మామిడి రాంబాబు మాదిగ, ఇసుకపల్లి చిట్టిబాబు మాదిగ, వేల్పుల సురేష్ మాది, రెడ పొంగు ప్రేమ్ కుమార్, రాయవరపు కల్యాన్, వేల్పుల ప్రదీప్ మాదిగ, నిమ్మకూరు మహేష్ మాది, పిల్ల రాజ్ కుమార్, ఐతే మహేష్, మధు మాదిగ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**యు.కొత్తపల్లి జూలై 5 (మనం న్యూస్) :** ఈనెల 9వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మండల సిఐటియు అధ్యక్షులు కే వి వి సత్యనారాయణ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా శనివారం సమ్మె పోస్టర్ను ఆవిష్కరించారు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులు 9వ తేదీన నిర్వహించు లేబర్ కోడ్లు రద్దుకే జరుగుతున్న సమ్మెను జయప్రదం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల బిల్డింగ్ వర్కర్స్ అధ్యక్షులు సిహెచ్ సాంబశివకుమార్, సిపిఎం మండల కన్వీనర్ జి అప్పారెడ్డి, మండల కార్యదర్శి కే నాగేశ్వరరావు, కే వి వి సత్యనారాయణ, ఎం సూరిబాబు, ఏ వాసు, వి గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు

## విలేఖరికి 5000 ఆర్థిక సహాయం



**యు. కొత్తపల్లి జూలై 5 (మనం న్యూస్) :** యు కొత్తపల్లి మండలం విలేకరిగా పనిచేస్తున్న మామిడాల చక్రధర్ రావు ఇటీవల కాలంలో ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించు కోవడంతో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఫెడరేషన్ 5000 రూపాయలు చెక్కు ను మండల కమిటీ సభ్యులకు ఇవ్వడంతో శనివారం సురక్ష ప్యాలస్ ఏర్పాటుచేసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ మండల కమిటీ సభ్యులు చేతుల మీదుగా మామిడాల చక్రధర్ రావుకు చెక్కును అందించారు అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడంతో సుమారు 22 మంది ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు చేయించుకున్నట్లు జిల్లా కమిటీ సభ్యులు సత్య తెలిపారు ఈ కార్యక్రమంలో విలేకరులు మొండి వెంకటరమణ,ఎం కంటి మూర్తి, చోడిశెట్టి సతీష్, గంప రాజు, గంట్రోతు కిరణ్, రవి, గంగ, కోకా సతీష్, ఎం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మ్యాజిక్ డ్రైన్ తో పారిశుద్ధ్య సమస్యకు చెక్

మంత్రి కందుల దుర్గేష్





**నిడదవోలు జూలై 5 మనం న్యూస్ :** భూగర్భజలాల పెరుగుదల, పారిశుద్ధ్య నిర్వహణ భారం తగ్గడమే లక్ష్యంగా మ్యాజిక్ డ్రైన్ల ను ఏర్పాటు చేసే అంశం పై కూటమి ప్రభుత్వం కసరత్తు చేసిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శనివారం నిడదవోలు ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఈ మేరకు మ్యాజిక్ డ్రైన్ల ఏర్పాటు, తద్వారా కలిగే ప్రయోజనాలు,అకిరా మియావాకి విధానం తదితర అంశాల గురించి అధికారులనడిగి మంత్రి దుర్గేష్ వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అకిరా మియావాకి విధానంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు పారడానికి రహదారుల పక్కన ఇప్పటి వరకు నిర్మిస్తున్న సాధారణ సిమెంట్ కాలువ స్థానంలో మ్యాజిక్ డ్రైన్‌ను ఏర్పాటు చేసి తద్వారా పారిశుద్ధ్యనికి చెక్ పెట్టాలని కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిపారు. తద్వారా మురుగు నిలిచిపోయి దుర్గంధం వెదజల్లే సమస్య ఉండదని, పంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణ భారం తగ్గుతుందని,పల్లెల్లో మురుగు కాల్వల సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే నీరు నిల్వ ఉండకుండా మ్యాజిక్ డ్రైన్ ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు.

# పేదరికం లేని రాష్ట్రమే విజన్ -2047 లక్ష్యం

**పీ4 విధానంపై సమీక్షలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**
**పీ4 విధానం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు చేయూత అందిస్తామని హామీ**
**మార్గదర్శుల గుర్తింపు, బంగారు కుటుంబాల ఎంపిక అంశాలపై సమీక్షలో చర్చ**
**'మార్గదర్శుల' ద్వారా 'బంగారు కుటుంబాలకు' చేయూత అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం**










**నిడదవోలు జూలై 5 మనం న్యూస్:** మార్గదర్శుల' ద్వారా 'బంగారు కుటుంబాలకు' చేయూత అందించడం, రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కార్యక్రమమే పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్) అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పీ4 విధానం అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మార్గదర్శుల గుర్తింపు, బంగారు కుటుంబాల ఎంపిక అంశాలపై వివరించారు. పీ4 అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పీ4 అమలుకు సంబంధించిన తాము ఏం చర్యలు చేపడుతున్నామో ప్రభుత్వానికి తెలపాల్సి ఉంటుందని అధికారులకు స్పష్టం చేశారు.సమాజంలో చాలా మంది వివిధ రూపాల్లో పేదలకు సాయం చేయడానికి ఆసక్తి చూపుతున్నారని, అటువంటి వారికి పీ4 కార్యక్రమాన్ని ఒక మంచి వేదికగా మార్చాలని సీఎం చంద్రబాబునాయుడు సూచించినట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. 'మార్గదర్శులు'గా ఉండటానికి ముందుకు వచ్చేవారిని సంప్రదించి, వారిని 'బంగారు కుటుంబాల'తో అనుసంధానించే ప్రక్రియపై మరింత శ్రద్ధ పెట్టాలని అధికారులకు సూచించారు.పేదరికం లేని రాష్ట్రమే విజన్ -2047 లక్ష్యమని గుర్తుచేశారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ సరైన అవకాశాలు లేక దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలను బంగారు కుటుంబాలుగా పరిగణించి వారిని గుర్తించే కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూనే వారికి సమాజం నుండి తోడ్పాటు అందించే అంశంలో భాగంగా మార్గదర్శులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో పారిశ్రామిక వేత్తలు, ఎన్ఆర్ఐలు, సెలబ్రిటీలు, ఉన్నత వర్గాలు, ప్రైవేట్ సంస్థలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, పీ4 కాన్సెప్ట్‌ను వివరించి వారిని మార్గదర్శులుగా ఉండేందుకు ఆహ్వానించాల్సిన అవసరాన్ని తెలిపారు. ఈ అంశాల ప్రాతిపదికనే జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిల్లో ప్రణాళికలు తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఎంతమంది మార్గదర్శులను, ఎన్ని బంగారు కుటుంబాలను గుర్తించామో ప్రభుత్వానికి తెలపాలన్నారు.ఇప్పటికే కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ క్రింద పరిశ్రమలు సమాజ సేవలో భాగమవుతున్నారని మంత్రి తెలిపారు. అలా కాకుండా వ్యక్తిగతంగా కుటుంబాలను దత్తత తీసుకొని వారిని అభివృద్ధి పథంవైపు నడిపించే వారిని గుర్తించాల్సి ఉందన్నారు. 'మార్గదర్శులు'గా ఉండాలనుకునే వారికి అవసరమైన సమాచారం, మార్గనిర్దేశం అందించాలన్నారు. ఈ సందర్భంగా సమాజంలో ఉన్నత స్థాయిలో ఉన్న ఎవరైనా పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జీరో పావర్టీ, పీ4 కాన్సెప్ట్‌ను ప్రజా బాహుళ్యంలోకి బలంగా తీసుకెళ్లి పేదరిక నిర్మూలనలో భాగం అవుదామని అధికారులకు సూచించారు. సమాజం ఇచ్చిన గుర్తింపుకు కృతజ్ఞతగా తిరిగి సమాజానికి ఏదోకటి చేయాలనే వ్యక్తులు ముందుకు రావాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకొని స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ రూపకల్పన చేసుకొని సమగ్రమైన ప్రణాళికతో నిడదవోలు నియోజకవర్గాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని పిలుపునిచ్చారు.

# ఈ సీజన్‌లో దానిమ్మ పండ్లను తినడం మరిచిపోకండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..!



దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. చూసేందుకు ఎరుపు రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. దానిమ్మ పండ్లను తినేందుకు చాలా మంది ఇష్టం చూపిస్తుంటారు. ఈ పండ్లతో జ్యూస్ తయారు చేసి కూడా తాగుతుంటారు. దానిమ్మ పండ్లను ఈ సీజన్‌లో రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఒక కప్పు దానిమ్మ గింజలను తింటే సుమారుగా 144 క్యాలరీల శక్తి లభిస్తుంది. 32 గ్రాముల పిండి పదార్థాలు, 7 గ్రాముల ఫైబర్, 3 గ్రాముల ప్రోటీన్లు, 2 గ్రాముల కొవ్వు, అధిక మోతాదులో విటమిన్ సి, కె, బి9, పొటాషియం, మాంగనీస్, కాపర్, ఫాస్ఫరస్, మెగ్నిషియం వంటి పోషకాలు లభిస్తాయి. దానిమ్మ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

**యాంటీ ఆక్సిడెంట్లు అధికం..**

యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండే పండ్లలో దానిమ్మ పండ్లు ఒకటని చెప్పవచ్చు. ఈ పండ్లలో ప్యూనికాలాజిన్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్లే ఈ పండ్లు ఎరుపు రంగులో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. కణాలు ఆక్సీకరణ ఒత్తిడికి గురి కాకుండా రక్షిస్తాయి. దీని వల్ల వయస్సు వెనక్కి మళ్లుతుంది. చర్మం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే నాడీ సంబంధ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. దానిమ్మ జ్యూస్‌ను తాగితే ఇంకా ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లను పొందవచ్చని పరిశోధకులు చెబుతున్నారు.

**గుండె ఆరోగ్యానికి..**

దానిమ్మ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఎంతటి వాపులను అయినా సరే ఈ పండ్లు తగ్గిస్తాయి. ఈ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. దీని వల్ల శరీరంలో ఉండే వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా ఆర్థరైటిస్, ఆస్టియోపోరోసిస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే ఇన్‌ఫ్లామేటరీ బౌల్ డిసీజ్ (ఐబీడీ) సమస్యకు పరిష్కారం లభిస్తుంది. మెటబాలిక్ వ్యాధుల నుంచి సైతం బయట పడవచ్చు. దానిమ్మ పండ్లను తినడం వల్ల మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరిగిపోతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా జాగ్రత్తగా ఉండవచ్చు. గుండె పనితీరు మెరుగు పడుతుంది.

**క్యాన్సర్ రాదు..**

దానిమ్మ పండ్లలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉంటాయి. సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల ప్రకారం దానిమ్మ పండ్లను రోజూ తింటే పలు రకాల క్యాన్సర్లు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. ఈ పండ్లను తినడం వల్ల జీర్ణ వ్యవస్థకు సైతం మేలు జరుగుతుంది. మలబద్దకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దానిమ్మ పండ్లను తింటే మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్‌గా ఉంటారు. ముఖ్యంగా చిన్నారులకు ఈ పండ్లను తినిపిస్తే వారి తెలివితేటలు పెరుగుతాయి. చదువుల్లో రాణిస్తారు. ఈ పండ్లను తినడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఈ సీజన్‌లో ఈ పండ్లను తింటుంటే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ప్లేట్‌లెట్లను పెంచడంలోనూ దానిమ్మ ఎంతగానో సహాయం చేస్తుంది. కనుక ఈ పండ్లను ఈ సీజన్‌లో తినడం మరిచిపోకండి. లేదంటే అనేక లాభాలను కోల్పోతారు.